RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, ఏప్రిల్ 27, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 21 | పేజీలు: 8 | వెల : రూ.1



హైదరాబాద్ భక్తుడి ఉదారత..

తిరుమల శ్రీవారికి 1.20 కోట్ల భారీ విరాళం



## ఇక మా టైం మొదలైంది: కవిత

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత కొత్త పార్టీ

'మీ టైం అయిపోయింది, మా టైం మొదలైంది' అంటూ సంచలన ట్వీట్

పార్టీ ఆవిర్భావ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు

తండ్రి కేసీఆర్ పార్టీ పాత పేరుతోనే కొత్త రాజకీయ ప్రయాణం

# ట్రంప్ విందులో కాల్పులు



వైట్‌హౌస్ డిన్నర్‌లో కాల్పుల కలకలం

గందరగోళంలో వైన్ బాటిళ్లు పట్టుకెళ్లిన కొందరు అతిథులు

అధ్యక్షుడు ట్రంప్‌ను సురక్షితంగా తరలించిన భద్రతా సిబ్బంది

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

జర్నలిస్టుల తీరుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు

వాషింగ్టన్ : వాషింగ్టన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల కలకలం రేగగా, మరోవైపు కొందరు చేసిన పని తీవ్ర వివాదాస్పదమైంది. ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన సమయంలో, కొందరు టేబుళ్లపై ఉన్న ఖరీదైన వైన్ బాటిళ్లను చేతుల్లో పట్టుకుని బయటకు వెళ్లడం కెమెరాల్లో రికార్డయింది. ఈ వీడియోలు వైరల్ కావడంతో జర్నలిస్టుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం రాత్రి వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఈ వార్షిక విందు జరిగింది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ, ఉన్నతాధికారులు, జర్నలిస్టులు, ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా బాల్‌రూమ్ సమీపంలో ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. అతిథులంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ గందరగోళం మధ్యే కొందరు అతిథులు, టేబుళ్లపై ఉన్న వైన్, షాంపేన్ బాటిళ్లను తీసుకుని వెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. "విపత్తులో

(మిగతా 2వ పేజీలో)





## అజారుద్దీన్, కోదండరాంలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిన గవర్నర్

ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్ సర్కారు!

గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం

మహ్మద్ అజారుద్దీన్, కోదండరాంలను నామినేట్ చేసిన గవర్నర్

ఈ నెల 30లోగా ఎన్నిక కాకపోతే అజార్ మంత్రి పదవి కోల్పోయే ప్రమాదం

కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి నియామకాలు

హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ ఎం. కోదండరాంలను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదివారం నామినేట్ చేశారు. ఈ నియామకాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. డి. రాజేశ్వర్ రావు, ఫారూఖ్ హుస్సేన్‌ల పదవీకాలం 2023 మే 27న ముగియడంతో ఏర్పడిన ఖాళీలను వీరితో భర్తీ చేశారు. ఈ నియామకం ముఖ్యంగా మంత్రి అజారుద్దీన్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి

(మిగతా 2వ పేజీలో)

## సెన్సస్ 2027: తన వివరాలు స్వయంగా నమోదు చేసిన సీఎం రేవంత్

తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం

స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం

తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే

ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు



హైదరాబాద్, ఏప్రిల్ 27: తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని

(మిగతా 2వ పేజీలో)



## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ జరపాలని కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నియోజకవర్గం మరియు జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపు (ఏప్రిల్ 27న) హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభ నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీ సమావేశాన్ని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

(మిగతా 2వ పేజీలో)

## గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి... ఈ నెల 28న సీఎం చంద్రబాబు శంకుస్థాపన



విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు

ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో నిర్మాణం

1 గిగావాట్ సామర్థ్యంతో రానున్న హైపర్ స్కేల్ సెంటర్

భారీగా ఉపాధి అవకాశాలు.. టెక్ హబ్‌గా ఏపీ

విశాఖపట్నం: ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెడుతోంది. 1995-2004 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చిన చంద్రబాబు, ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మరో భారీ టెక్ విప్లవానికి నాంది పలుకుతున్నారు. అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ తన ఏఐ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తుండటమే దీనికి నిదర్శనం. ఈ నెల 28వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విశాఖ జిల్లా తర్లువాడ వద్ద ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుంది. ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదు, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖను మార్చబోయే ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్నాలజీ పటంలో విశాఖ నగరానికి శాశ్వత స్థానం లభించనుంది. ఫలితంగా, పోర్టు నగరంగా ప్రసిద్ధి చెందిన విశాఖ, ఇకపై "డేటా సిటీ"గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందనుంది.

### దేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ

గూగుల్ ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా

(మిగతా 2వ పేజీలో)

## చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం




యాదాద్రి జిల్లా ఆలేరు వద్ద ఘటన

రైలులోని S5 కోచ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు

ప్రాణభయంతో రైలు నుంచి కిందకు దూకేసిన ప్రయాణికులు

పలువురికి స్వల్ప గాయాలు, తప్పిన ప్రాణనష్టం

## 'బెంగాల్‌లో గూండారాజ్.. ప్రజాస్వామ్యం ఖూనీ!' రాహుల్



అసన్సోల్‌లో కాంగ్రెస్ కార్యకర్త దారుణ హత్య

టీఎంసీ గూండాల పన్నాగమని రాహుల్ ఆరోపణ

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి

కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి



## నాచారంలో ఘనంగా వాసవి మాత జయంతి



నాచారం (వాయిస్ టుడే):ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి సందర్భంగా వాసవి జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో సాయి బాబా దేవాలయంలో వాసవి మాత కు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన వాసవి మాత పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నాచారం ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ(బండల), గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, జనరల్ సెక్రటరీ బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షులు గౌరీశెట్టి నరేందర్, పుల్లూరి లక్ష్మణ్, సలహాదారులు, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## లాలాపేట్‌లో ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

### 108 కళశాలతో మహిళల ఊరేగింపు

నాచారం (వాయిస్ టుడే):లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు 108 కళశాలతో శాంతినగర్‌లో ఊరేగింపుగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానానికి చేరుకున్నారు. అక్కడ వాసవీ మాతకు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా వాసవీ మాత జయంతి నిర్వహించాలని తీసుకున్న నిర్ణయంపై సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహించి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు ప్రత్యేకంగా తెలిపారు. లాలాపేట్ శాంతినగర్ లో ఆర్యవైశ్య సంఘం స్థలంలో నిర్మిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయ నిర్మాణానికి దాతల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాతృసంఘం అధ్యక్షులు మడిపడగ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నేతి రాములు, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం, కోశాధికారి చిదిరి వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీల రమేశ్, యెనిశెట్టి కృష్ణ, కాపర్తి ఇంద్రయ్య, ముక్కాల రవిప్రకాష్, నేతి జయరాములు, నాగిళ్ల సింహం, ఎలగందుల లక్ష్మణ్ రావు, రాగిద్ది కిరణ్ కుమార్, ఎనిశెట్టి సూరి, ఇతర సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల లక్ష్మి, గౌరవాధ్యక్షురాలు ఇంగు వీణ, కోశాధికారి కోటపల్లి రమాదేవి, నేతి అంజమ్మ, మడిపడిగ అన్నపూర్ణ, యెనిశెట్టి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఏ సమస్య ఉన్న నేనున్నానంటూ కాంగ్రెస్ లీడర్ లక్ష్మణ్ గౌడ్..

అల్లాపూర్.. 26 ఏప్రిల్ వాయిస్ టుడే : అల్లాపూర్-255 డివిజన్ పరిధిలోని శివాజీ నగర్, రాణా ప్రతాప్ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రముఖ సామాజిక కార్యకర్త లక్ష్మణ్ గౌడ్ తన సొంత ఖర్చుతో రూ. 1,50,000/- వ్యయంతో బోర్ రిపేర్ పనులను చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో శివాజీ నగర్ ప్రెసిడెంట్ శ్రీ విజయ్ గౌడ్ గారు, రాణా ప్రతాప్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీ సాంబయ్య గారు, పండరినాథ్, సిదప్ప, బాలు, రవి తదితరులతో పాటు అల్లాపూర్ డివిజన్ ప్రజలు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించడం పట్ల స్థానికులు లక్ష్మణ్ గౌడ్ గారిని అభినందించారు.



## వాసవి జయంతి సందర్భంగా వాసవి సేవక్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### -- నాయకుల శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతినగర్‌లో వాసవి మాత జయంతి సందర్భంగా శ్రీ వాసవి సేవక్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. వాసవి సేవక్ ఫౌండర్ మరియు చైర్మన్ అల్లాడి మహేష్ గుప్తా ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తాను మాట్లాడుతూ సమాజ సేవలో వాసవి సేవక్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అలాగే నూతన కమిటీ సభ్యులు ఐకమత్యంతో పనిచేస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవక్ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గో ఆరాధన ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గోవర్ధన్రెడ్డి కవాడిగూడ, గోఆరాధన దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఈనెల 27న నిర్వహించతలపెట్టిన ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగ స్వాములు కావాలని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గోఆరాధన ఆహ్వానపోస్టర్ను శనివారం ఆయన ప్రారంభిం చారు. అనంతరం కవాడిగూడలోని జేఏసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గోవర్ధన్రెడ్డి మాట్లాడుతూ గోఆరాధన దినోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని కోరారు. తెలంగాణలోని మండల బ్లాక్, జిల్లా కలెక్టర్ల ద్వారా రాష్ట్రప తి, ప్రధానమంత్రులకు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తి చేయాలని ఆయన కోరారు. ఇందుకోసం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరిం చారు. గోవధ నుంచి గోవులకు రక్షణ కల్పించడానికి, గోవుల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు పి ప్రదీప్కుమార్, రవీందర్, దేవేందర్రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి.. నిందితుడిపై కేసు నమోదు



హైదరాబాద్/నల్గొండ, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసి, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై నల్గొండ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్జాలబావి గ్రామ సమీపంలోని ఐటీ హబ్ వద్ద ఆదివారం ఉదయం సుమారు 8:10 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు డ్రైవర్ తల్లా రామ్ కుమార్, నిర్ణీత స్టాప్ వద్ద బస్సును ఆపగా, బైక్‌పై (TS-05-FJ-9301) వచ్చిన తుపాకుల వెంకటేశం బస్సును మధ్యలో ఎందుకు ఆపలేదని ప్రశ్నిస్తూ వాగ్వాదానికి దిగాడు. బస్సును కేవలం నిర్ణీత స్టాపుల వద్దే ఆపుతామని డ్రైవర్ చెప్పినా, నిందితుడు అసభ్య పదజాలంతో దూషించాడు. అనంతరం బస్సులోకి ఎక్కి డ్రైవర్‌ను సీటు నుంచి కిందకు లాగి విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో డ్రైవర్ రామ్ కుమార్ కుడి కంటి పైభాగంలో మరియు మోకాలిపై గాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు, నిందితుడు తుపాకుల వెంకటేశంపై బిఎన్ఎస్ సెక్షన్లు 118(1), 352 కింద కేసు (ఎఫ్ఐఆర్ నెం. 90/2026) నమోదు చేశారు.

**అధికారుల స్పందన..**

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్టీసీ సిబ్బందికి అండగా నిలిచి, వారి రక్షణే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం-షాపూర్ నగర్ ఆర్యవైశ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఆ వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆర్యవైశ్యులలో ఉద్దేశించి మాట్లాడుతూ ఆ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సోదరులందరికీ అభినందించారు. అనంతరం ఆర్యవైశ్య అసోసియేషన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు పవన్ గుప్తా, హర్ష, జగదీష్,వాస శ్రీనివాస్, ఆకుల ప్రభాకర్ మరియు ఇతర సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వీకెండ్ స్పెషల్ డ్రైవ్‌లో 245 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ( సి టి పి) వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ మొత్తం 245 మందిపై కేసులు నమోదు చేశారు.

ట్రాఫిక్-I డీసీపీ రంజన్ రతన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, వాహనాల వారీగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి: 197 ద్విచక్ర వాహనాలు, 12 త్రిచక్ర వాహనాలు, 36 నాలుగు చక్రాల వాహనాలు కాగా, హెవీ వాహనాలపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసి) ఆధారంగా నిందితులను వర్గీకరించారు. 196 మంది 36 ఎంజి/100 ఎంఎల్ నుండి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య బీఏసి స్థాయితో పట్టుబడగా, 28 మంది 201 ఎంజి/100 ఎంఎల్ నుండి 300 ఎంజి/100 ఎంఎల్ మధ్య ఉన్నారు. ఇక 21 మంది 301 ఎంజి/100 ఎంఎల్ నుండి 550 ఎంజి/100 ఎంఎల్ వరకు అధిక మత్తులో వాహనం నడిపినట్లు గుర్తించారు.

పట్టుబడిన వారందరినీ గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు మరోసారి హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం కలిగించిన పక్షంలో, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసి, గరిష్టంగా 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని పేర్కొన్నారు.

గత వారం డ్రంక్ డ్రైవ్ కేసుల వివరాలు..

ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25, 2026 వరకు కోర్టులు 189 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించాయి. వీటిలో ఇద్దరికి జరిమానాతో పాటు సామాజిక సేవ విధించగా, 187 మందికి కేవలం జరిమానా మాత్రమే విధించారు. జైలు శిక్షతో కూడిన కేసులు నమోదు కాలేదని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకుండా, రోడ్డు భద్రతను కాపాడాలని వాహనదారులను అధికారులు కోరారు.



## జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలోన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నాచారం (వాయిస్ టుడే): జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలోన్ ని ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ లో ప్రారంభించింది. ఈ సలోన్ ను భారతదేశంలోని హెయిర్ కట్టింగ్ లో లెజండ్ గా గుర్తింపు పొందిన జావేద్ హబీబ్ మరియు ఎం.ఎల్.ఏ మరియు గవర్నమెంట్ విప బీర్ల ఐలయ్య ప్రారంభించారు. భారత్ దేశంలో 29రాష్ట్రంలలో 130 సిటీస్ పైగా సలోన్స్ ఉన్నాయి ఈరోజు 102 సలోన్ ని తెలంగాణ లోని మల్లాపూర్ లో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజ్ నిర్మాహకులు తేజ దేవిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఫ్రాంచైజ్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం పాల్గొన్నారు. ఈ సందర్బంగా సలోన్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం మాట్లడుతూ మేం ఈ సలోన్ ని కేవలం ప్రజలు కనిపించే విధానం లో మార్పు తెసుకురావటానికి మాత్రమే కాదు జీవితం పట్ల వారి దృక్పథం లో కూడా మేం మార్పులు తీసుకరానున్నం...! మా కస్టమర్లు అంతర్గతంగా కూడా అందాన్ని అనుభవించాలని కోరుకుంటున్నాశీ. జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలోన్ ప్రతెక్యమేన గ్రూమింగ్ సేవలని సెలెబ్రిటిలు మరియు స్టార్ లకి సర్వం సిద్ధం చేయటంతో పాటుగా చిక్ మరియు ట్రెండ్ హెయిర్ కేర్, స్కిన్, బాడీ కేర్ సేవలని విస్తరించిది. వీటిలో హెయిర్ కలరింగ్, గ్రూమింగ్ సేవలు అయినటువంటి హెయిర్ స్టైలింగ్, మానిక్యుర్, మేకప్, హెయిర్ గ్రూమింగ్ ఉన్నాయి అని తెలిపారు.



## నల్లకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ : ఏప్రిల్ 26 ( వాయిస్ టూ డే): శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జన్మదినోత్సవం సందర్భముగా ఆర్యవైశ్య సంఘం నల్లకుంట వారి ఆధ్వర్యంలో కల శాలతో శివం రోడ్ శ్రీ కుసుమ హరనాథ్ దేవాలయం నుండి శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఊరేగింపు మరియు రథయాత్ర కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, సెక్రటరీ అంజన్ కుమార్, కోశాధికారి శివకుమార్, యాదగిరి మాజీ అధ్యక్షులు లింగ ప్రకాష్ పాల్గొన్నారు సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ అంజన్ కుమార్ కోరుకున్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 27 ఏప్రిల్ 2026



## క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

### తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ చైర్మెన్ మహేశ్వర్...

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగిస్తాయని తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ చైర్మెన్ మహేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ లు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఇండోర్ స్టేడియంలో 9వ తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్షిప్ సబ్ జూనియర్ సీనియర్ పోటీలకు వారు హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పని సరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణ తోపాటు శారీరక దారుఢ్యం పెంపొంది చుకోవచ్చున్నారు. పిల్లల్ని వారిని ఉత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణ మని, ఓడిపోయామని కుంగిపోరాదని సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 600 మంది పాల్గొనగా విజేతలకు, జనరల్ సెక్రెటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్, కోషాధికారి, మారుతి వరప్రసాద్, నరసింహ, బి. కృష్ణ, వెంకటస్వామి, సిహెచ్ స్వామి, శ్రీనివాస్, రవికుమార్, సర్టిఫికేట్లు అందజేశారు.

## తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

### మనం ముందుకు వస్తేనే ప్రాణాలకు ఆధారం

### వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణుగోపాల్

కూకట్ పల్లి; ఏప్రిల్ 26(వాయిస్ టుడే): కూకట్‌పల్లి పరిధిలోని కేపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్--1లో ఉన్న సరస్వతి శిశు మందిర్‌లో చత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారికి సహాయార్థం మహత్తరమైన రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసీమియా బాధితులు ప్రతి నెలా రక్త మార్పిడి పై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ప్రాణాలను నిలబెట్టేది మనలాంటి దాతలేనని పేర్కొన్నారు. ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని, అందుకే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ సాయి చంద్ర మల్లాది, టీసీఎస్ వైస్ చైర్మన్ రత్నావళి సంపత్ మద్దతు అందిస్తున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు కర్రి బాలసుబ్రహ్మణ్యం, ఎస్. పవన్ కుమార్, నాగేశ్వర్ గుప్తా, టి. సునీత తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు."మీ చిన్న సహాయం. వారి జీవితానికి పెద్ద ఆశ" రక్తదానం చేయడం ద్వారా తలసీమియా బాధితులకు కొత్త జీవం ఇవ్వవచ్చు. సమాజం మొత్తం ఒక్కటై ఈ కార్యక్రమంలో పాల్గొని మానవత్వాన్ని చాటాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## జనసేన పార్టీలోకి కూకట్‌పల్లి డివిజన్ యువత చేరిక

కూకట్‌పల్లి: ఏప్రిల్ 26(వాయిస్ టుడే) కేపీహెచ్ బి కాలనీ 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న మంచి పనులు, వారి ఆశయాలు మరియు పార్టీ సిద్ధాంతాలు నచ్చి కూకట్‌పల్లి నియోజకవర్గం అడక్ కమిటీ సభ్యులు వేముల మహేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన యువత జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్ వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రోహిత్ గౌడ్, సాయి శ్రవణ్, భాను ప్రకాష్, రోహన్, సాయి పవన్ తేజ్, భరత్, గణేష్, వర్షిత్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ యువతకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తే మంచి నాయకులుగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, రణదీప్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బండి రమేష్ చేతుల మీదుగా లక్ష రూపాయల ఎల్‌ఓసీ అందజేత

కూకట్‌పల్లి: ఏప్రిల్ 26(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గంలో మరోసారి మానవతా పరిమళం వెల్లివిరిసింది. కూకట్‌పల్లి డివిజన్ దయరుగూడకు చెందిన జిల్లెల రాణి (56), భర్త నరేందర్ రెడ్డి కుడి కన్ను చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన సందర్భంలో వారికి ఆర్థిక సహాయం అందించబడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) నుంచి రూ.1,00,000 లక్ష రూపాయలు విలువైన ఎల్‌ఓసీ పత్రాలను కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా నరేందర్ రెడ్డికి అందజేశారు. ఈ సహాయం పట్ల నరేందర్ రెడ్డి గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి కి, అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, మేకల రమేష్, తూము సంతోష్, గంధం రాజు, మేకల సుదర్శన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాలు అవసరమైన వారికి చేరుతున్నాయని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# డా. గాయత్రీ పాలాట్‌కు యుద్ధవీర్ స్మారక పురస్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 26: యుద్ధవీర్ ఫౌండేషన్ 33వ స్మారక పురస్కారం కోసం డా. గాయత్రీ పాలాట్ ను ఎంపిక చేయడం జరిగింది. పాలియేటివ్ కేర్ రంగంలో ఆమె చేసిన విశిష్ట సేవలు, మానవ బాధలను తగ్గించడంలో ఆమె చూపిన అసాధారణ నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా ఏప్రిల్ 30న గురువారం సాయంత్రం 4:30 గంటలకు హైదరాబాద్‌లోని రెడ్ హిల్స్‌లో ఉన్న కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియం లో ఈ అవార్డును అందజేస్తారు. ఈ పురస్కారం కింద ఒక ప్రశంసా పత్రం, ఒక లక్ష రూపాయల నగదు బహుమతి ఉంటాయి. కేరళలో జన్మించిన డా. గాయత్రీ పాలాట్ ది సైనిక కుటుంబం. దానితో ఆమె దేశంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగారు. ఆమె మన దేశంలో చదువుకుని అనస్థీషియాలజీ డిప్లొమా, డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ పొందారు. అలాగే యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ డియాగో నుండి ఇంటర్నేషనల్ ప్యాలియేటివ్ కేర్ లీడర్‌షిప్‌లో డిప్లొమా పొందారు. కొచ్చిలోని అమృత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో పాలియేటివ్ మెడిసిన్ విభాగం, దేశంలో మొదటిసారిగా ప్రారంభమైన పాలియేటివ్ మెడిసిన్ డిప్లొమా అభివృద్ధిలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె 2006లో మెహదీ నవాజ్ జంగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్ కి పెయిన్, పాలియేటివ్ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా వచ్చారు. అక్కడ పాలియేటివ్ మెడిసిన్ విభాగం స్థాపనలో మరియు రాష్ట్ర ఆరోగ్య విధానంలో పాలియేటివ్ కేర్ ను చేర్చడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. 2019లో నిలోఫర్ ఆసుపత్రిలో పీడియాట్రిక్ పాలియేటివ్ కేర్ విభాగాన్ని స్థాపించడంలో, 2017 నుంచి 2022 వరకు తెలంగాణ లోని 33 జిల్లాల్లో పాలియేటివ్ కేర్ విభాగాలను ఏర్పాటు చేయడంలో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. అలాగే తెలంగాణలో ఓపియాయిడ్ నియంత్రణ సంస్కరణలను ప్రోత్సహించడం ద్వారా విధాన రూపకల్పన, సేవల ప్రాప్తి విస్తరణలో ఆమె కీలక పాత్ర పోషించారు. దీనితో పాటు 2021లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా ఎంఎన్ జే లో మూడు సంవత్సరాల ఎండీ, డీఎన్ బీ పాలియేటివ్ మెడిసిన్ ప్రోగ్రామ్‌లకు గుర్తింపు సాధించడంలో ఆమె ముఖ్య పాత్ర పోషించారు. గతంలో యుద్ధవీర్ స్మారక పురస్కారం పొందిన వారిలో భారత మాజీ ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్, బి.పి.ఆర్. విఠల్, డా. యు.ఆర్. రావు, డా. సోమ రాజు, డా. కె. అంజి రెడ్డి , రామోజీ రావు , డా. జయప్రకాశ్ నారాయణ , పండిట్ జస్రాజ్ , ప్రొఫెసర్ శాంతా సిన్హా , సైనా నెహ్వాల్, డా. ఎవిటా ఫెర్నాండెజ్, డా. గుల్లపల్లి ఎన్ రావు తదితరులు ఉన్నారు. అలాగే ప్రతి సంవత్సరం యుద్ధవీర్ ఫౌండేషన్ తరపున ఉస్మానియా



విశ్వవిద్యాలయంలో కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం మాస్టర్స్‌లో ఉత్తమ విద్యార్థికి 'యుద్ధవీర్ గోల్డ్ మెడల్'ను కూడా అందజేస్తున్నారు. ఇదికాకుండా ముషీరాబాద్ లోని మదర్ కృష్ణ బాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఉత్తమ విద్యార్థికి కూడా ప్రతి సంవత్సరం 'యుద్ధవీర్ గోల్డ్ మెడల్'ను అందజేస్తున్నారు. దివంగత శ్రీ యుద్ధవీర్ గారు ప్రసిద్ధ జర్నలిస్ట్, అంకితభావంతో పని చేసిన సామాజిక సేవకుడు, ప్రకృతి ప్రేమికుడు. అయితే, ఆయన ఎక్కువగా గుర్తుంచుకోవాలని కోరుకున్న పాత్ర స్వాతంత్ర్య సమర యోధుడిగా ఉండటమే. ఆయన జీవితం మరియు కృషిని గుర్తు చేసుకునేందుకు 1991 ఏప్రిల్ 10న యుద్ధవీర్ ఫౌండేషన్ స్థాపించబడింది. ఈ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం ఆయన ఉన్నత ఆదర్శాలను వ్యాప్తి చేయడం మరియు జాతీయ ఐక్యత, సామాజిక సేవ, సంస్కృతి, సాహిత్యం మరియు మానవ సేవ రంగాలలో కృషి చేసే వారిని గౌరవించడం. యుద్ధవీర్ ఫౌండేషన్ ట్రస్టీలు – అరుణ బహుగుణ (ఐపిఎస్ రిటైర్డ్) చైర్‌పర్సన్, అమర్ అలీ ఖాన్, తరుణ్ కుమార్ జవార్, నితిన్ బజాజ్ మరియు విష్మా వీర్ (కార్యదర్శి) నేతృత్వంలో ప్రతి ఏటా ఈ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు.



## కలియుగ పార్వతీదేవి వాసవీ అమ్మవారు

హైదరాబాద్ ఏప్రిల్ 26: ఆర్యవైశ్య సంఘం, ఇసామియాబజార్, మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సంత్ శ్రీ రాజా కల్బి సమాజ్ ట్రస్టులో వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్లె మల్లిఖార్జున్ పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆత్మగౌరవాన్ని చాటిన కలియుగ పార్వతీదేవిగా వాసవీ అమ్మవారు నిలుస్తారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్త, ప్రధానకార్యదర్శి గాదె మహేష్, కొక్కొండ నిఖిలేశ్వర్, కొమిరిశెట్టి అనిల్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు బేజుగం భ్రమరాంబ, ప్రధానకార్యదర్శి గుండా నగిత, విప్పల సుభాషిణి, కొమిరిశెట్టి స్వర్ణలత, ఆలంపల్లి రవి కుమార్, గుండా విక్రమ్, బేజుగం శ్రీధర్, విప్పల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## వన్నారం గ్రామ మున్నూరు కాపు కులస్తుల పోచమ్మ బోనాలు



కరీంనగర్, ఏప్రిల్ 26: రామడుగు మండలం వన్నారం గ్రామంలో మున్నూరు కాపు కులస్తులు పోచమ్మ బోనాల సందడిలో వన్నార గ్రామంలో అట్ట సంఘ బోనాల పండుగను జరుపుకున్నారు ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనువాస్ పాల్గొన్నారు. బిజెపి నాయకులు ఉపసర్పంచ్ బండారి లక్ష్మణ్ స్వాగతం పలుకుతూ.. గ్రామస్తులతో కలిసి శాలువా పూల బొకే తో సత్కరించారు. గ్రామంలో జరుగుతున్న పోచమ్మ బోనాలకు హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్, వన్నారం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాలలో పాల్గొన్న వన్నారం ఉపసర్పంచ్ బండారి లక్ష్మణ్, బిజెపి మండల అధ్యక్షులు మేడి రవీందర్, సీనియర్ నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్ ,అక్షయ్ జాడి, వంశీ, కుమార్, వేముల, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం విద్యాలక్ష్మిపథకశీ సహకారంతో..

# తెలంగాణ యువతకు జపాన్‌లో ఆతిథ్య రంగం ఉద్యోగవకాశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణ యువతకు పీఎం విద్యాలక్ష్మి పథకం సహకారంతో ఆతిధ్య రంగంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ జపాన్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్ లోని వింగిగ్ అకాడమీ జపాన్ లోని జపాన్ – ఇండియా కో ఆపరేషన్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు హైదరాబాద్, కొండాపూర్, వింగిగ్ అకాడమీ కార్యాలయంలో ఆదివారం జపాన్ – ఇండియా కో ఆపరేషన్ సంస్థ చైర్మన్ కేంజి ఓకు ముర, వైస్ చైర్మన్ జూన్ ఓయబు లతో వింగిగ్ అకాడమీ సీఈఓ ఉ ఎండి. సింగిరెడ్డి లక్ష్మి రవినాథ్ రెడ్డి ఆతిధ్య రంగంలో డిగ్రీ పూర్తి చేసిన వారికీ జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంజి ఓకు ముర మాట్లాడుతూ మానవ వనరుల కొరత కారణంగా జపాన్ ప్రభుత్వం 1.23 మిలియన్ల మంది విదేశీ కార్మికులను స్వీకరించే ప్రణాళికను రూపొందించిందని, ముఖ్యంగా ఆతిధ్య రంగంలో శ్రామిక శక్తి కొరత చాల ఉందని తెలిపారు. జపాన్‌కు ప్రతి సంవత్సరం సుమారు 5 లక్షల ఉద్యోగాలు అవసరం ఏర్పడిందని, జపాన్ లో భారతీయులకు మంచిపేరు ఉందని, అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని నమ్మకం ఉందని, ఇతర దేశాలలో పోల్చితే జపాన్‌లో కార్మిక చట్టాలు చాలా కఠినంగా కార్మికులకు అండగా ఉంటాయని అన్నారు.తప్పనిసరిగా జాపనీస్ భాష నేర్చుకొని ఆతిధ్య రంగంలో డిగ్రీ సాధించిన లేక ఆన్లైన్ లో డిగ్రీ చేస్తున్న వారికీ జపాన్ లోని ప్రముఖ హోటళ్ల నుంచి కండిషనల్ ఆఫర్ లెటర్ తో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ యువతకు జపాన్ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి హైదరాబాద్ వింగిగ్ అకాడమీతో ఒప్పందం చేసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర యువత సిద్ధమై, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవలని కేంజి ఓకు ముర కోరారు. సింగిరెడ్డి లక్ష్మి రవినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ పూర్తి అయిన వెంటనే (18 నుంచి 26 సంవత్సరాల వయస్సు) గల విద్యార్థులు ఒక్క రూపాయి ఫీజు చెల్లించే అవసరం లేకుండా పీఎం విద్యాలక్ష్మి పథకం(ఎడ్యుకేషన్ లోన్) ద్వారా పూర్తి ఫీజు చెల్లిశీపు సౌకర్యం కల్పిస్తున్నామని, మూడున్నర సంవత్సరాల తర్వాత వాయిదా పద్ధతిలో లోన్ చెల్లించే వెసులుబాటు ఉంటుందని, వింగిగ్ అకాడమీ ఆతిధ్య రంగంలో ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్ ప్రస్తుతం ఫుడ్ అండ్ బెవరేజెస్, హాస్పిటాలిటీ డిగ్రీ కోర్స్ అందిస్తున్నామని, ఈ మూడేళ్ళ కోర్సులో చేరిన విద్యార్థులకు మొదటి మూడు నెలలు అకాడమీలో జపాన్ ప్రతినిధులచే జపనీస్ లాంగ్వేజ్ శిక్షణ అందించి, అనంతరం ఆన్లైన్ లో విద్య అందించడంతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ లో భాగంగా ప్రతి నెల రూ. 8 వేల నుంచి రూ.15 వేల స్టైఫైండ్ అందించి, హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు, వైజాగ్ తదితర ప్రాంతాలలో ప్రముఖ హోటళ్ల లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇది పూర్తిగా డిగ్రీతో సమానమైన కోర్సు అని, ఉత్తర్ ప్రదేశ్ లోని మంగళయతన్ యూనివర్సిటీ అనుబంధంతో వింగిగ్ అకాడమీలో శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. జపాన్ లాంగ్వేజ్ పట్టు సాధించిన వెంటనే డిగ్రీ సాధించిన లేక ఆన్లైన్ లో డిగ్రీ చేస్తున్న వారికీ ప్రతి నెల రూ. 1.2 లక్షల నుంచి రూ. 2 లక్షల వేతనంలో జపాన్ ఉద్యోగ అవకాశాలు కలిస్తామని వెల్లడించారు. ఇప్పటికే అనేకమంది విద్యార్థులను జపాన్ పంపించిన అనుభవం వింగిగ్ ఉందని, నార్మల్ డిగ్రీలు చదివి కాలయాపన చేయకుండా వింగిగ్ అందించే డిగ్రీ కోర్సులతో కేవలం మూడు నెలల్లోనే వేతనం ప్రారంభం అవుతుందని తెలిపారు. తెలంగాణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైకో ప్రతినిధులు యమవుకో, తానబే, హీరోనాక, ఒగవా తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు వింగిగ్ అకాడమీ, ఎక్తా టవర్స్, వైట్ ఫీల్డ్స్, హైటెక్ సిటీ(కొండాపూర్), హైదరాబాద్, ఫోన్ నం. 8977524480, yîuÙ trainings@wingigglobal.com, www.wingigglob-al.com లో సంప్రదించాలని కోరారు.

# పెట్రోల్ డీజిల్ కొరతపై ఎంపీ వద్దిరాజు స్పందన

## ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్

## సత్వరమే సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

## రేపటికల్లో సమస్య అధిగమిస్తామని హామి

ఖమ్మం, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): : తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్రంగా వేదిస్తున్న పెట్రోల్ డీజిల్ కొరతలపై బీఆర్ఎస్ ఎంపీ, పెట్రోల్, సహజ వాయు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పందించారు. ఆయా కంపెనీల సరఫరాదారులు, ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడి పెట్రోల్ డీజిల్ కొరతలను తక్షణమే తీర్చాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం



వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రను పలువురు పెట్రోల్ బంక్ ల యజమానులు, అసోసియేషన్ ప్రతినిధులు కలిసి పెట్రోల్, డీజిల్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, బంకుల్లో ఏర్పడుతున్న కొరత గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఆయన అక్కడి నుంచే ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిన్నటి నుంచి ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకోవడంతో రైతులు, చిరుద్యోగులు, వ్యాపారస్తులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆయా కంపెనీల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. బంకుల యజమానులు డీడీలు చెల్లించినా కూడా ఆయిల్ సరఫరా చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని..? ఆయన వారిని ప్రశ్నించారు. రేట్ల హెచ్చుతగ్గులను దృష్టిలో పెట్టుకుని కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఆయిల్ కొరత ఇలాగే కొనసాగితే తెలంగాణలో సమస్యలు తీవ్రమవుతాయని ఆయన సరఫరా కంపెనీలకు వివరించారు. తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరతను నివారించాలని, సరఫరా వేగవంతం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులు..సోమవారానికల్లా సమస్య ను అధిగామిస్తామని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. ఎంపీ రవిచంద్ర కు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్పీసీఎల్ కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా పమ్మి అనిత



ఖమ్మం, ఏప్రిల్ 26 ( వాయిస్ టుడే ): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఖమ్మం జిల్లా నుండి పమ్మి అనిత నియామకం. ఈ సందర్భంగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మహిళా సమస్యలపై దృష్టి సారిస్తూ మున్ముందు జరగబోయే స్థానిక మరియు మహిళల పట్ల తన వంతు కృషిని బలోపేతం చేస్తానని తెలియజేయడం జరిగింది.

## సిపిఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ఖమ్మం, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): ఎండలు మండుతున్న సమయంలో సిపిఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందించడం అభినందనీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గడిచిన వారం రోజులుగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయని ప్రజలు అల్లాడుతున్నారన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు వరదా నర్సింహారావు ఆధ్వర్యంలో ఖమ్మం వన్టేన్ పరిధిలోని –అల్లిపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య –అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి కొరత తీర్చేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వమే చలివేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని హేమంతరావు సూచించారు. సేవాభావంతో సిపిఐ వన్టేన్ నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దప్పిక తీర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న కాలంలో మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజాసేవలో ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. –అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సిపిఐ నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ. యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు, సిపిఐ నాయకులు మాడుగుల నాగేశ్వరరావు, యాకూబ్, చందు, సిద్ధి శ్రీను, వెంకీ, ఉమా, ముత్తయ్య, తాళ్లూరి శ్రీను, సుశీల, నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి బీఆర్ఎస్వీ పోరాటం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

### బీఆర్ఎస్వీ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ,వాయిస్ టుడే: రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి బీఆర్ఎస్వీ ఎల్లవేళల పోరాటం చేస్తుందని మాజీ ఛీఫ్ విప్,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బీఆర్ఎస్వీ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ గండ్రకోట రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఇబ్బందుల నేపథ్యంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులు 13లక్షల మంది విద్యార్థి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల కాక పోవటం వల్ల విద్యార్థులు పై చదువులకోసం మరియు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకునే వారికి కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని వినయ్ భాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర,హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్,రూరల్ జిల్లా కో ఆర్డినేటర్ రఘుపతి,నాయకులు వీరస్వామి,కోరపెల్లి రాజేష్, రాసూరి రాజేష్,ఐలోని అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

## యాఫీ 1964 వరంగల్ డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్‌గా ఆవునూరి కుమారస్వామి నియామకం



వరంగల్( వాయిస్ టుడే) ఏప్రిల్ 26 : భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(యాఫీ) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ అధ్యక్షతన శనివారం నగరంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ కమిటీలో పలు కీలక పదవులకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్‌గా నగరంలోని ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన ఆవునూరి కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కార్యక్రమాలు, ఏజెంట్ల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్త బాధ్యతలు స్వీకరించిన ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ యూనియన్ బలోపేతం, ఏజెంట్ల హక్కుల సాధన, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్, రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాస్ మరియు ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# కుల అహంకార దౌర్జన్యాలు ఇంకెన్నాళ్ళు?

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి

ఖమ్మం, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): 78ఏండ్ల స్వాతంత్రం తర్వాత కూడా నేటికీ సాటి మనిషి తనతో సమానుడే అనే విజ్ఞత కోల్పోవడమే ఈ దేశ దీనస్థితికి నిదర్శనమని సాటి మనిషిపై కుల అహంకారపు దౌర్జన్యాలు చేస్తున్నారని ఈ కుల దురహంకార దౌర్జన్యాలు ఇంకెంత కాలం దేశం భరించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల జయప్రదం కోసం జిల్లా ప్రజా సంఘాల బాద్యుల సమావేశం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ

పూలే అంబేడ్కర్ జయంతుల స్ఫూర్తితో ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించి జిల్లాలో అన్ని మండల, గ్రామాల్లో జయంతులు, సభలు నిర్వహించుకొని ఏప్రిల్ 28న ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న రమణగుట్ట క్రింద ఉన్న ఓపెన్ గ్రౌండ్ వద్ద జిల్లాస్థాయి కుల



రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు, ఆట పాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆకాశం ఎత్తుకు ఎదిగినప్పటికీ నేటికీ సాటి మనిషిని మనిషిలాగ చూడని తప్పుడు సాంప్రదాయం కొనసాగుతుందని చెప్పారు. కులం అన్ని జబ్బుల కంటే ప్రమాదకరమైన జబ్బుగా కొనసాగుతుందని చెప్పారు. సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు కులం లేని సమాజం కోసం కృషి చేయాలని చెప్పారు. ఈ సాంస్కృతిక ఉత్సవాలలో కళాకారులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజా, సామాజిక సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో ప్రజా సామాజిక సంఘాల జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, పారుపల్లి ఝాన్సీ, మెరుగు రమణ, ఎస్ కె బషీర్, సదానందం, లక్ష్మీనారాయణ, పాపిట్ల సత్యనారాయణ, నకరికంటి చిరంజీవి, గుమ్మడి భిక్షం, కర్లకుంట నరేష్, చెరుకుపల్లి వీరభద్రం, విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## జావేద్ కుటుంబానికి ఉప ముఖ్యమంత్రి ‘భట్టి’ భరోసా

### దివంగత నేత నివాసానికి వెళ్లి పరామర్శించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం, ఏప్రిల్ 24 (వాయిస్ టుడే): ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు , దివంగత నేత మహమ్మద్ జావేద్ కుటుంబానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొండంత అండగా నిలిచారు. ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్ హౌసింగ్ సొసైటీలో గల దివంగత నేత జావేద్ నివాసానికి వెళ్లిన ఆయన, తొలుత జావేద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరామర్శలో భాగంగా జావేద్ ఇద్దరు కుమార్తెలతో భట్టి విక్రమార్క ప్రత్యేకంగా మాట్లాడారు. వారి చదువుల గురించి ఆరా తీశారు. సివిల్స్ కోసం సిద్ధమవుతున్న పెద్ద కుమార్తె మహమ్మద్ షహేలా జావేద్ తో మాట్లాడిన డిప్యూటీ సీఎం.. పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సివిల్స్ ప్రిపరేషన్‌కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎంబీబీఎస్ చదువుతున్న చిన్న కుమార్తె మదిహ సభాహత్ విద్యా వివరాలను అడిగి తెలుసుకున్నారు. “మీ భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత మాది” అని వారికి భట్టి భరోసానిచ్చారు.


### తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

ఉప ముఖ్యమంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నేతను కోల్పోవడం తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ పరామర్శలో పలువురు స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు విఫలం

ఖమ్మం, ఏప్రిల్ 26 ( వాయిస్ టుడే): స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం, ణఖీ× ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూచిపూడి నరేష్ అధ్యక్షతన, జరిగిన ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో డీవైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి, రావులపాటి నాగరాజు మాట్లాడుతూ, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేస్తోందని అన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి అని అదేవిధంగా తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలి. ఎన్నికల హామీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏడాదిలో రెండు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు, ఆ దిశగా అడుగులు వేయడం లేదు. ఇప్పటివరకు కేవలం పాత నోటిఫికేషన్లకు నియామక పత్రాలు అందించారు తప్ప, కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా వేయలేదు. హైదరాబాద్ నగరంలో ‘యూత్ డిక్లరేషన్’ ప్రకటించి, దానిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. అలాగే సమావేశంలో ణఖీ× ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూచిపూడి నరేష్, మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, జిల్లా వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో, డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి, రావులపాటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు, కూచిపూడి నరేష్, డివిజన్ ఉపాధ్యక్షులు, యేటా రాజేష్, ఎర్ర సాయి కుమార్, కోర్లపాటి రాజేష్, ధనాలకోట రవికుమార్, డివిజన్ కమిటీ సభ్యులు, ఇనపనురి వర్షిత్, నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.




## గజల్ కవి కట్టెకోలకు ఘనసత్కారం

ఖమ్మం, ఏప్రిల్ 26 ( వాయిస్ టుడే): నగరానికి చెందిన గజల్ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పి విజయలక్ష్మి పండిట్, బిక్కి కృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవంలో పలువురు ప్రముఖ గజల్ రచయితల పుస్తకాలను ఆవిష్కరించారు. గజల్ రచనలలో గానంలో ఆరితేరిన ప్రముఖ గజల్ గాయనీ గాయకులను, గజల్ రచనలలో ప్రతిభ కనపరిచిన గజల్ కవులను, కవయిత్రులను జాతీయ అవార్డులతో ఫౌండేషన్ సత్కరించింది. అందులో భాగంగా గజల్ కవి కట్టెకోల చిన నరసయ్యకు ఎన్టీఆర్ సాహిత్య కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్, విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పి విజయలక్ష్మి పండిట్, బిక్కి కృష్ణ, ప్రముఖ కవయిత్రి, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డాక్టర్ రాధాకుసుమలు శాలువా కప్పి, ప్రశంసా పత్రాన్ని మెమెంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కట్టెకోలను అభినందించారు.

# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే);: జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జన గణన 2027 లో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వీయ గణన (ఒవశ్రీట వఅబఎవతీఫ్అశీఅ) ప్ర క్రియ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ,ష్ట్రజూం:ఒవ.ఎవఅంబం .స్త్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్ర క్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షిత మని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తి భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమ రేటర్లు, సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు ఇచ్చా మని తెలిపారు. జిల్లా లోని ప్రజలు సర్వే కోసం వచ్చే వారికి 34 ప్రశ్నలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. స్వీయ గణన లో భాగంగా ప్రజలు ఇచ్చే సమాచారం తో ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించడం లో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన (Self Enumeration) జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజా ప్రతి నిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనాభా గణన సంబంధించి 1025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి జన గణన అని, డిజిటల్ విధానంలో చేయనున్నారని వెల్లడించారు.ఇప్పటి వరకు 1117 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, ఈడీఎం శ్రీనివాస్, ఎస్ ఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

సిరిసిల్ల, ఏప్రిల్ 26, (వాయిస్ టుడే) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలనురాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆదివారం రోజున ఘనం గా నిర్వహిం చారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్ర అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం అందించిన హైదరాబాద్ భక్తులు



వేములవాడ, ఏప్రిల్ 26, (వాయిస్ టుడే) వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనులకు భక్తులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. తాజా గా హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన భక్తులు నీలగిరి శంకర్రావు, ప్రసూన దంపతులు ఆలయ అభివృద్ధి కోసం రూ.10 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించిన దంపతులు, ఈ విరాళా నికి సంబంధించిన చెక్కును దేవస్థాన కార్యనిర్వాహణ అధికారికి సమర్పిం చారు. ఆలయ అభివృద్ధి లో భాగ స్వాములైన దాతలకు అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద పండితులతో ఆశీర్వచనాలు చేయించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 26: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ రమాకాంత్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని వెంకటరావుపల్లి మరియు బోయినపల్లి గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. 15 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిని పట్టుకుని వారి మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి మ్యాట్ అందజేత



బోయినపల్లి ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండలం తడగొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం కళ్యాణం మహోత్సవం పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం వెంకటేశ్వర స్వామేలు, హనుమాన్ స్వాములు లకు దేవస్థానం వద్ద మ్యాట్ అందజేసిన ముదాం శ్రీనివాస్. స్వామివారి కృపా కటాక్షాలు శ్రీనివాసుకు ఎల్లవేళలా ఉండాలని స్వాములు కోరుకున్నారు.



## జనగణన వెబ్‌సైట్ ద్వారా స్వయంగా స్వీయ గణన చేసుకున్నా ఎస్సై రమాకాంత్

బోయినపల్లి ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి) : మండలంలో జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని బోయిన్‌పల్లి ఎస్సై రమాకాంత్ పిలుపునిచ్చారు. ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వీయ గణన ప్రక్రియను ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్ పాల్గొని https://se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా స్వయంగా స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీయ గణన చేసుకోవాలని, కేవలం 5 నిమిషాల్లో పూర్తయ్యే ఈ ప్రక్రియ పూర్తి సురక్షితమని తెలిపారు. ఇంటింటికి వచ్చే సిబ్బందికి సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. జనగణన విజయవంతానికి పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ గంగరాజు ఆర్ ఐ మనోజ్ కుమార్ సిబ్బంది తదితరులున్నారు.

# నేత్ర దాత చేపూరి రాజమ్మ సంస్మరణ సభ

## నేత్ర, అవయవ, దేహ దానం మానవ జన్మకు మహా పుణ్య కార్యం



బోయినపల్లి 26 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలం, తడగొండ నివాసి చేపూరి రాజమ్మ గారు అనారోగ్యంతో15-4-26 న మరణించగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేసారు. నేత్ర దాత చేపూరి రాజమ్మ సంస్మరణ సభ ను ఈ రోజు వారి స్వగ్రామం సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం, తడగొండ లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి నిర్వహించి, రాజమ్మ కు ఘనంగా నివాళులు అర్పించి వచ్చిన బందు మిత్రులకు గ్రామస్థులకు నేత్ర, అవయవ, దేహ దానాలపై అవగాహనా కల్పిస్తూ, కోట్ల రూపాయలు పెట్టిన దొరకని మానవ సంజీవినులైన నేత్ర అవయవలు,మనం మరణించినాకె దానం చేయడం ద్వారా మనం జీవించినట్లేనని, ఇది పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు అవగాహనా పొందిచేయాలి అని తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు పాల్గొని అభినందనలు తెల్పిన ప్రజా ప్రతినిధులుచేపూరి మహిపాల్, సింగరేణి విశ్రాంత జనరల్ మేనేజర్ రాములు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు చేపూరి దేవేందర్ లక్ష్మి ప్రసన్న, రవీందర్ అరుణ, కూతురు అల్లుడు శోభ ఆనంద్ రెడ్డి మరియు మనుమలు మనుమరా0డ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్, ప్రతినిధులు బర్ల రవీందర్,యం. కనకయ్య,యం. సత్యం,కయ్యం మల్లయ్య, బిరుదు రాజన్న,మాజీ సర్పంచ్ చిందం రమేష్,చేపూరి మహిపాల్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



## బుధవార్ పేట్ స్మశాన వాటికలో వివిధ సమస్యలను పరిష్కరించి సౌకర్యాలను కల్పించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి వినతి పత్రం

### బుధవార్ పేట్ మాల సంక్షేమ సంఘం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 26: ఆదివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్ పేట్ స్మశాన వాటికలో వివిధ సమస్యలు 1. ప్రహరి గోడ, 2. విద్యుత్ సౌకర్యం, 3. బోర్వెల్ కోసం,4. స్నానాల గదులు, 5. దహన ప్లాట్ ఫామ్ ల సమస్యల గురించి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. వివిధ సమస్యలను తీర్చి సౌకర్యాలను కల్పించాలని బుధవార్ ఫేట్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి ని కలవడం జరిగింది వివిధ సమస్యల గురించి విన్నవించడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని అన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి కి బుధవార్ పేట్ మాల సంక్షేమ సంఘం తరపున అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధవార్ ఫేట్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుమల రాజేశ్వర్, ఏలుమల ముత్తన్న, ఎర్ర రవీందర్, దయగల గంగన్న, పేరుమల్ల రాజేశ్వర్, రాజలింగం, జ్ఞానేశ్వర్, చిన్నయ్య, బత్తుల రాజేశ్వర్, దేవర రాఘవేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 26: రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇస్తున్న వాసవి మాత జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్లు వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు జరిపారు ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష శతని నాడు వాసవి మాత జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఆర్య వైశ్యులు కుల దేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపా రు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.



## మహిళా సంఘం భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

మహబూబ్నగర్ జిల్లా (వాయిస్ టుడే) జడ్చర్ల , ఏప్రిల్ 26 : మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామానికి మహిళా సంఘం భవనాన్ని వెంటనే మంజూరు చేయండి.అని గ్రామ మహిళలు ఆదివారం పలు శుభకార్యాలకు వెళుతున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గ్రామ గేటు దగ్గర ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామానికి మహిళా సంఘం భవనాన్ని నిర్మిస్తానని అధికారులకు లెటర్ ప్యాడ్ పై సిగ్నేచర్ చేసి అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ టీ. చెన్నయ్య, బుక్క వెంకటేష్, వార్డు మెంబర్ సామెల్, రఘు, తదితరులు పాల్గొన్నారు.ద



## భారతదేశ వ్యాప్తంగా స్వీయ గణన ( జనాభా లెక్కల) ప్రారంభం

వేములవాడ ఏప్రిల్ 26,( వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా పరిది లో వేములవాడ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశ వ్యాప్తంగా నేడు జనాభా లెక్కల స్వీయ గణన కార్యక్రమం ప్రారంభం అవుతుంది. గతంలో 2011లో జరిపిన జనాభా లెక్కన తదుపరి మళ్లీ 2027లో జనాభా లెక్కల గణన నిర్వహించడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో స్వీయ గణన కార్యక్రమం ప్రారంభం చేసుకున్నాం. జనగణన 2027 మొదటి దశలో భాగంగా ఈరోజు నుండి మే 10 వరకు నిర్వహించనున్నారు. ప్రజలు తమ వివరాలను అధికారిక పోర్టల్‌లో స్వయంగా డిజిటల్‌గా నమోదు చేసుకోవచ్చు.భారతదేశంలో ఉన్న పౌరులు ఎక్కడి నుండి అయినా అధికారిక పోర్టల్లో నమోదు చేసుకోవచ్చు. దీని ద్వారా సమయం ఆదా అవ్వడంతో పాటు వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుంది. అని అన్నారు.

వాయిస్
హైదరాబాద్
సోమవారం 27 ఏప్రిల్ 2026



## పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీ అంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు

కరీంనగర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టాలనే ఉద్దేశంతో కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ దగ్గర 24 గంటల నిరాహార దీక్ష విజయవంతంగా కొనసాగింది. నిరాహార దీక్ష తెలియజేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలపడానికి ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మంగు నరసింహాద్రి మరియు కరీంనగర్ జిల్లా ప్రముఖ్ రాచకొండ గిరిబాబు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 10,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయులు పెండింగ్ లో ఉన్నాయని,ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 2500 కోట్లు కేటాయిస్తే అనగా బడ్జెట్లో 0.77 శాతం నిధులు కేటాయిస్తే సరిపోతుందని,కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఆసక్తి కనపడుతూ లేదని,ఇవి విద్యార్థుల బిక్ష కాదు విద్యార్థుల హక్కు అని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర విడి తక్షణం పెండింగ్ లో ఉన్న విద్యార్థుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యార్థుల జీవితాలు మారడం లేదని,గౌరవ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు తగిన రీతిలో ప్రభుత్వం తరపు నుండి తగు రీతులు నివేదిక సమర్పించి ఈ యొక్క ఫీజు రీమార్స్మెంట్ పథకాన్ని కొనసాగించి తెలంగాణ విద్యార్థి సమాజానికి తగిన న్యాయం చేయాలని కోరారు. కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ దగ్గర చేసిన 24 గంటల నిరాహార దీక్షకు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మంగు నర్సింహాద్రి మరియు జిల్లా ప్రముఖ్ రాచకొండ గిరిబాబుతో కలిసి మద్దతు తెలిపిన అనంతరం దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కరీంనగర్ పూసాల విష్ణు, రాష్ట్ర కో - కన్వీనర్ అజయ్, రాష్ట్ర హాస్టల్స్ కో - కన్వీనర్ నందు నగర కార్యదర్శి యోగేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి,నాగరాజు,వంశీ,శివ, మనోజ్,నవీన్ పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు

### హాజరైన మేయర్ కోలగాని శ్రీనివాస్

కరీంనగర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): నగరంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నగరంలోఅశోక్ నగర్ వాసవి వీధిలో వెలసిన శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారి జయంతి ఉత్సవాలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు వేద మంత్రాలతో మేయర్ కు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు,సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు సమస్యలను స్థానికులు,కమిటీ సభ్యులు మేయర్ దృష్టికి తెచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని మేయర్ హామీ ఇచ్చారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అవతరించిన వాసవి కన్యకాపరమేశ్వరీ దేవి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని కొనియాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు,అమ్మవారి భక్తులకు జయంతి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిమల్ల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కో ఆప్షన్ మెంబర్ కన్న కృష్ణ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి శ్రీనివాస్,ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి ఐదుగురికి చోటు



కరీంనగర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 23, 24,25 తేదీలలో అత్యంత ఉత్సాహపూరితంగా జరిగాయి. చివరి రోజు రాష్ట్ర నూతన కమిటీని మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు.రాష్ట్ర కమిటీలో కరీంనగర్ జిల్లా నుండి ఐదుగురికి చోటు కల్పించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వర్థ వెంకటరెడ్డి,కమిటీ సభ్యులుగా మిల్కూరి వాసుదేవ రెడ్డి, కానవేని అరుణ, బాసిర సంపత్ రావు,చెల్పూరి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అఖిలభారత నాయకత్వానికి,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో బలమైన,సమరశీల,రైతు పోరాటాలు నిర్వహిస్తామన్నారు.రాబోయే రోజుల్లో రైతు సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు పూర్తి స్థాయిలో ప్రారంభించి కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. గిట్టుబాటు ధరలు లేక,పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై గత్యంతరం లేని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్యలు రైతు సమస్యలకు పరిష్కారం కావనీ పాలక ప్రభుత్వాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించి హక్కులు సాధించుకోవాలన్నారు.

# ప్రజాసేవ కోసమే రాజకీయ ఆరంగ్రేటం

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




మానకొండూర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): వృత్తిరీత్యా వైద్యుడిని అయినప్పటికీ ఎక్కువమందికి కేవలందించాలనే తలంపుతోనే రాజకీయ ప్రవేశం చేశానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.హనుమకొండ లోని కాకతీయ వైద్య కళాశాల 1984 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం తర్వాత పాత మిత్రులను కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందని,ఈ అవకాశాన్ని కల్పించిన సమ్మేళనం నిర్వాహకులను ఆయన అభినందించారు.దశాబ్దాల వారసత్వం కలిగిన విశ్వసనీయ సంస్థగా కాకతీయ మెడికల్ కాలేజ్ కి ప్రత్యేక గుర్తింపు ఉందని,ఇది ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు,ఆరోగ్య సంరక్షణ, శిక్షణ,పరిశోధనలలో కేఎంసికి ఘనమైన చరిత్ర ఉందన్నారు.ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రులతో అనుబంధం కలిగి ఉండటం వల్లఈ కళాశాల పటిష్టమైన క్లినికల్ అనుభవాన్ని అందిస్తుంది. అందువల్ల నీట్ అర్హత సాధించిన అభ్యర్థులకు ఇది ఒక అగ్రశ్రేణి ఎంపికగా నిలుస్తుందన్నారు.ఈ మెడికల్ కాలేజీలో చదివిన ఎంతోమంది వైద్య విద్యార్థులు వైద్య రంగంలో రాణిస్తూ జాతీయ,పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. తాను కూడా వైద్యుడుగా స్థిరపడ్డానని,ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సహజంగా తనలో ఉన్న సేవా భావం దృష్ట్యా ప్రజలకు విస్తారంగా సేవలు అందించే అవకాశం రాజకీయ రంగం ద్వారా కలుగుతుందని విశ్వసించడం వల్లనే తాను రాజకీయ రంగంలోకి అడుగు పెట్టానని,తాను చేసిన సేవలను దృష్టిలో పెట్టుకున్న మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు.ప్రజల ఆశలు,ఆశయాల అనుగుణంగా పనులు చేస్తున్నట్టు అని చెప్పారు. తాను కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థి నైనందుకు గర్వపడుతున్నానని డాక్టర్ సత్యనారాయణ చెప్పారు.అనంతరం పాత మిత్రులను కలుసుకొని కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,ఆయన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధలను ఘనంగా సన్మానించారు.



## వైభవంగా మాజీ మంత్రి గంగుల కుమారుడి వివాహం

### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కరీంనగర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుమారుడి వివాహ వేడుకలు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బారస కార్యనిర్వాక అద్యక్షుడు కేటీఆర్, సినీ ప్రముఖులు చిరంజీవి, రాజకీయ ప్రముఖులు హాజరయ్యి వధూవరులను దీవించారు.



## హిందూధర్మం అంటే మతం కాదు, జీవన విధానం

### ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందల సత్యనారాయణ

మానుకోండూర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే):హిందూధర్మం అంటే మతం కాదు,జీవన విధానం అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందల సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ ఉప మండలం ,శ్రీరామ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ ఎలగందల సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం, సనాతన ధర్మంకు శాశ్వత చిరునామా భారతదేశమే అన్నారు.అందుకే ప్రపంచ దేశాల్లో అన్నింటికంటే భారత దేశానికి ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలన్నారు.దేశ ప్రగతికి సత్యం,ధర్మం వంటి విలువలను ఆచరించడం అవసరమని తెలిపారు. పంచ పరివర్తనల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ఆ దిశగా ముందుకు కొనసాగాలని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు.హిందూ సమాజం ఐక్యతతో ఉండాలన్నారు.హిందూ ధర్మ రక్షణ,సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి నడుం బిగించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.హిందూ సమ్మేళన సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ అల్పాహారం,మజ్జిగను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సరఫ్ రామకృష్ణ,గర్రెపల్లిమహేశ్వర శర్మ, మహిళా వక్త అనుపమ,సదాశివ పల్లి, మానకొండూర్,ముంజంపల్లి,శ్రీనివాస్ నగర్,జగ్గయ్యపల్లి,లింగాపూర్, ఈదులగట్టపల్లి,గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారు.

## కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేశామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి దిగుబడులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వాటి కొనుగోళ్లను ముమ్మరం చేశామని,ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా వెనువెంటనే కొనుగోలు చేసి పంపించాలని ఆయన సూచించారు. రైతులు కూడా ఆమె పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని ఆయన రైతులను కోరారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో బీరప్ప మహంకాళి గుడి పునర్నిర్మాణ పనులకుమానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,పర్లపల్లి సర్పంచ్ స్వప్న రాజేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల సంపత్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు బుధారపు శ్రీనివాస్, గోగూరి నరసింహారెడ్డి,కంది అశోక్ రెడ్డి,గొట్టిముక్కల సంపత్ రెడ్డి,పెద్ది సంపత్,మహేందర్,బుర్ర అజయ్,రవి పాల్గొన్నారు.

## శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుడా చైర్మన్

కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే):కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీ అలివేలు మంగ,పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వీయ గణనకు జిల్లా కలెక్టర్ శ్రీకారం

కరీంనగర్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే):జనాభా గణనలో భాగంగా స్వీయ గణనకు జిల్లాలో కలెక్టర్ చిత్రా మిశ్రా శ్రీకారం చుట్టారు.కలెక్టర్ స్వయంగా తన వివరాల నమోదు చేసుకొని స్వీయ గణనప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జనాభా గణన ఒక జాతీయ కీలక కార్యక్రమం అని పేర్కొన్నారు.ఇది దేశంలోని జనాభా వారి సామాజిక ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారంఅందించడంతో పాటుసమర్థవంతమైన ప్రణాళిక సుపరి పాలన వనరుల సమాన పంపిణీకి పునాదిగా నిలుస్తుందన్నారు.ప్రతి పౌరుడు ఈ కార్య క్రమంలో చురుగ్గా పాల్గొని ఖచ్చితమైన సమాచారం అందించి జనాభా గణన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.కలెక్టర్ తో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రణాళిక అధికారి రామ్, దత్తారెడ్డి తమ వివరాలు నమోదు చేసుకున్నారు.

# డంపు యార్డు సమస్యపై బండికి భాధ్యత లేదా


**కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ ను తీసుకువచ్చి హడావిడి చేసినదంతా వట్టిదేనా**

**సమస్యను పరిష్కరించడానికి నిర్మాణాత్మకమైన చొరవ చూపండి**

**బండికి బ్లాస్టింగ్ న్యూస్ మాట్లాడాలన్న దానిపై ఉన్న శ్రద్ధ కరీంనగర్ అభివృద్ధిపై లేదు**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డంప్ యార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కరీంనగర్,ఏప్రిల్ 26(వాయిస్ టుడే): బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు కరీంనగర్‌లో ఎల్లప్పుడూ సహకరించు కుంటాయని ఆది నిన్నటి మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ ఎన్నికతో మరొకసారి రుజువయ్యిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్అండ్బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డంపు యార్డు సమస్యపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కు భాధ్యత లేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.సంవత్సరం క్రితం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను తీసుకువచ్చి డంపు యార్డు మరియు ఇతర సమస్యలకు సర్వరోగ నివారిణిని తీసుకువచ్చానని హడావిడి చేసి స్మార్ట్ సిటీ పనులకు అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేసి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అన్ని పనులు జరిగిపోయినట్టు ప్రజలకు భ్రమలు కల్పించారని ఇప్పుడేమో భాధ్యత లేనట్టు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముందు జంతువుల కళేబరాలు వేస్తామని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అందరి క్షేమం కోరుకునేవారని డంపు యార్డు విషయంలో కూడా బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు ఒక్కటై హుజురాబాద్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోకుండా అనవసరంగా రక రకాల విన్యాసాలు ప్రదర్శిస్తున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా బండి సంజయ్ కుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించడం మాని కేంద్రం ద్వారా ఏవిధమైన సహకారం లభిస్తుందో చూడాలని రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కార్పోరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి నాయకులు దండి రవీందర్,ఇట్టెపు వేణు,మ్యాకల నర్సయ్య,జీడి రమేష్, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్ హనీఫ్,ఉప్పరి అజయ్,ఖలీల్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**